# పీర్లపండుగ

పదిసార్లు కూతలేసిపిల్సినా కండ్లల్లవడని పెంటయ్య ఎన్నడులేంది ‘చెందిరి నీళ్ళదోడే’ అంట పిలువందే స్తానానికి దబ్బునవచ్చేట్యాళ్ళకు ఇంటిఇల్లుపాదికి అబ్బురమయింది. ఈ పెంటయ్య రామచంద్రారెడ్డిపటేలుకు పోంగపోంగనిల్చినసంతు. ఈ పిల్లగాడు పుట్టంగనే ముక్కు గుట్టి ఇంటెనక్క పెంటమీద ఇస్త్రాకుల ఏసి పెంటయ్య అని పేరుపెట్టింది ఆ వూరి మంత్రిసాని ఈడ్గి రాములు. ఇంగ ఆ పిల్లగాడు దినగండం, వారగండం, సందుగండం, బాల గండాలన్నిగడ్సి ఇప్పటికి బతికి బట్టగట్టి పన్నెండేండ్లోడయిండు. ఈ పిల్లగాణ్ణి జూసినప్పుడల్ల రామక్క మొకం గంపంత అయితది. ఇగ ఆయిన ఆడింది ఆట, పాడింది పాట. అందుకే సంజమ్మ మనువజోరం తిని “పిల్లా, బాలమ్మ యియ్యాళ్ళ యావూళ్ళ పొద్దువొడ్సిందో గని చిన్నయ్య యారడ్డి. రాశకారం లేకుండ వచ్చిండు. నీవు నాట్కందొక్కకు మరి! వత్తులఉడ్కనీళ్ళ పెద్దపెర్వులకుదోడి, సోలెడు తప్పాళ్ళల్ల నేమొ సల్లనీళ్ళనింపి దోసకాయచెంబు పెట్టు.” అని ఎంటేంట్లకెల్లి బిర బిరనడ్సుకుంట మల్లెశాలకు వచ్చి “అయ్యా పెంటయ్య చక్రివర్తి. ఇయ్యాళ్ళ ఇంతఆత్రంగ జలకాలాడజాలట్లకు వేం చేస్తి రేమయ్యా?” అని అంటున్న తల్లిమాటలు ఇని రామచంద్రయ్య, కొడ్కును వారగంటజూసి, ఇని ఇన్నట్లుండి ముసి ముసినగులు నగుకుంట దస్తురుమాల దులిపి బూజా నేసుకొని బంకు ఉదాటి కావలిఎంకణ్ణి ఎంటపెట్టుకొని కొలిమిచింత దిక్కు మళ్ళిండు.

పటేలిట్ల కన్నుమరుగు గాంగనే పసులరంగడు ఎగబోసుకుం టొచ్చి "అయ్యా. సంజమ్మయ్యా. మనఊళ్లెకు ఇద్దరు లాగులోళ్ళు వచ్చిన్రయ్యా! ఈ లాగులో ళ్లెనుక అడ్డగుడ్డజుట్టుకోని ఓ గడ్డపుముసలోడు, దర్మాపురం మొల్లసావు. వీళ్ళందరిఎన్క తో కెంట పెరుమాళ్ళని మన ముక్కడివస్తాదు వచ్చినర్రియ్యా" అన్నడు.

సంజ :- అరీ! రంగ! ఊళ్ళకు యా పక్కిరుకొడుకు, ఎక్కడూదేకులోడు వస్తే నా కేందిరా?

రంగ :- అయ్యో! అదిగాదయ్యా. వీళ్ళంత మనసావట్ల మసీదులేదు. గంమట్ల నే దిగినర్రియ్యా.

సంజ:- ఆ దా రా సంగతి! ఆ పీరుసావులను జూసి మన నవాబుసాబు బొంగురాలాడ్కంమావిస్తానాల కొచ్చిండని చెప్పు. ఇదా బిస దీన్కి?

రంగ: అయ్యా, మన సిన్నపటేలొక్కరే గాదుండి. మన కొనగంటి అనిమిరెడ్డి, పెద్దకొండరెడ్డి, బోయమాసాని కొడుకు చిన్నకట్టోడు, కురువసెందిర్రిగాడు. వీళ్ళంతా ఎక్కడోళ్ళు అక్కడ్డే వోయి ఇండ్లల్ల గూసున్నరు. దుద్దె గాళ్ళంత నేమొ తుపాకిలొట్టలుదీసుకొని ఆలేటిపిట్టల గొట్టమని పోయినుర్రి. సన్న కారంత నేమొ తాటిబెండ్లు బుజా నేసుకొని ఊరబాయి మొకాన ఈతకువోయిండుర్రి. బోయకట్టోదేమొ వష్టిమయ ఉత్తరమ్మని ఇచ్చిన దోతిబట్టను సెల్మెకడ్డంబెట్టి రొయ్యపిల్లలువడ్తుండడు. కుర్వసెందిర్రిగాణ్ణి వాళ్ళమ్మ బీరి సరిఅంబలి గాతువు రమ్మని గుంజుకపోతె, నే నాడిదాన్నా, అంబలిగాయ. అసువోస్తననివాడు కురువదారంజుట్తుండడు. అయ్యో! ఇంగ మన మాద్గికట్టోడు లేడు, వాడు లాగులోళ్ళను జూసి ఊరికి బీటు జవాన్లొచ్చినర్రిని బెదుర్కొని ఉరుకుకుంటవొయ్యి, కడ్గుకొట్టి ఎన్క దాక్కుంద మని, ఎవ్వరికి దొర్కకుండ గుఖ్ఖపిల్లవోయి నట్లు వోతుంటె

మాల సంది బిడ్డకు దిబుక్కున దగిలిం డంట. సూడు సూడుమంట గాపోరిగప్పుడే కోమటిఎంకయ్య తాన రెండుపైసల న్యాలశెన్గె నూనె గుర్గిల వోపిచ్చుకొని వస్తుండె నంట. వీణి తాకుడుకు ఆపోరి చెం దెగిరి నల్లెగిరి పో రీడ గుర్గి ఆడ వడి నూనె అంత బూమి పాలైంది. పగిలిన గుర్గి బోకు లేర్కాని, దోంద్రగ పోవ్వలె బావురు బావురు మను కుంట పోరి వోయి తల్లికి జెప్పిం దంట. సంది ముందే పరికికంప. అదేమొ తడ్కదాపు వాయిలు బర్గె ఇచ్చుకొని కట్టోని లగ్గంజేస్త నని ఎంటవడి దర్మకొస్తుందంహ్యా!

సంజ :- ఆ సందికి కట్టోడు దొర్కుతడా. పెత్తడా? పోయింది పో నియ్యక. యా దానికి గజ్జలగుల్లు మోలె ఉరు కొక్కెచ్చుకం దానికి అలువాటైంది దానితిక్క దిప్పుతడు లె కట్టోడు. అరే! అప్న బాగే గని వష్ఠింపంతులు ఈయాళ్ళ సాళ్ళ ఎందుకు జెప్తలేదురా?

రంగ :- అయ్యా! అన్నిదెలిసి గట్ల అడ్గవడ్తి రేమయ్యా? సావి ఎన్క మసీదుల నేమొ పీరీలు గూసుండె. అంజనేల గుళ్ళ నేమొ కమ్మరోళ్ళు కొలుములు వెట్టిరి. మన బవంతి బంకుల్ల నేమొ సిన్నిదొరసాని పెండ్లి కని అవుసుల ఎంకట్రాముడు దండతాయిత్తులు, పులిచేర్లగొలుసులు జేయ కుంపటి వెట్టె. ఇంగ మన సిన్నదొరలను, పిల్లలను యాడ సదువ మన్న రయ్యా? అందుకే సాళ్లెపిల్లలు పసుల పిల్లలు గలిసి అలాయి దుంకుతుండరు.

సంజ :- అయితె, మన పెంటయ్యదొర బొంగురా లాడ్కం మాని అలాయి దుంకుతుండ డన్నట్లా?

రంగ :- మన పటేలు దుంకుతలేదు గని సూస్తున్నడు. ఇంగ రేపు, పీర్లు బాయిలవడ్తయి గద. ఇంగ మన ఊళ్ళ ఊరుమీద ఊరే

పడెటట్లుండది. నాల్‌సావు నేమొ సవారిసాయన్న ఎత్తుకుంటడు. ఎన్కటి సంది బీబీఫాత్మమ్మ నేమొ నబీసాబ్ ఎత్తుకుంటడు. అయితే, ఇదేం ఇచ్చింత్రమో గని దూదేకు లోణికంటె మన సవారిసాయన్న పీరికే సత్తెం ఎక్కువ అనుకోండి. మన సవారిసాయన్న సవారినిండి పీరిని ఎత్తుకొని బొంద్రాయి దాటి పటే లోండ్ల ఇండ్లల్ల రొండు కడ్వాల సాక పోపిచ్చుకొని ఊదుపొగ ఏసు కుంటడో లేదో గని అబ్బ! శిగం ముంచుకొస్తది. సెప్పతరం గాదు. నగ్గురు అర్సమైన మొగోండ్లకు ఆగడనొక్క. ఇంగ నబీసావ్ పీరి సస్తి నయో అనుకుంట ఈడ్గెలవడి నడుస్తది. మొల్ల సావొచ్చి దట్టిగట్టి పది మాలిజముద్దలు ఫాతా లిచ్చి మణుం ఊదుపొగ ఏసినా సరె, యాదో ఏడ్పినోక్కన్ని తూడ్సి నట్లు జర జర గదిలి ఆవలి నౌల్క ఈవలకు పడ్డట్లు జేస్తడు. గని, మళ్ళ అప్పుడె కన్ను**మూసి** కన్ను దెర్సె ట్యాళ్ళకె సవారి గివారి గూలవడి నల్లగై సాపుగ నడుస్తడు. సత్తెం ఉండొద్దు సవారి వొచ్చెటందుకు? తుర్క దేవుడేం తిక్కపాలు దాగిండా?

సంజ :— వారీ! రంగా! అడ్గని జోలి జెప్పె అవుసల రామక్క అని, ఊరిమీది ముచ్చట్లన్ని నాకెందుకురా? పుల్లావును జెర గనిపెట్టుక తిర్గాలె. సింతాకంత సందు దొర్కితె పొద్దుఇడ్సి బిడ్డకు గుడ్సి రాత్రికి మన కెగపెడ్తది. పదిలం.

రంగ : అయ్యొయ్యొ! గీ సిక్కంటే ఇనుండి. రేపటి అలాయి సంగతి. ఊరంత అట్టుడిక్కినట్లు ఉడుక్కుతుండ దయ్యొ! నబీసావు పీరి కన్న సాయన్నపీరికి సత్తెం ఎక్కువ అని, ఊరు కోడై కూస్తుండె. ఈ త్యాప బీబిఫాత్మమ్మను మోసె నబీసావ్‌కు రోసం వచ్చి ముక్కుసెల్లె లెగిరేసుకుంట వోయి, మొల్లసావ్ కిదుప్పల నెత్తి వెట్టి "సాబ్ ఈ సారి బీబీఫాత్మాకు నేను ఎత్తుకుంట. ఉజ్రత్ నాల్‌సాబుకు సాయిగాడు ఎత్తు

కోవాలె" అని అడ్గిండంట. ఆ మాటకు నబ్బిసావ్ మొకంమీద పర్తున్న గడ్డాన్ని ఓచేత ఎగదిమ్ముకుంట. ఇంగోచేత నబ్బిగాణి నెత్తి నిమురుకుంట. మొల్లసావు "బేటా! దిల్ సాఫ్ ఉండాలె గని దేంట్ల ఏముండది? మనం రివాజ్ దప్ప గూడదు. పై రివాజ్ దాటి సవారీలు అదలు బదులు జేస్తే మా టొస్తది." అని అన్న గని ఇనిపిచ్చుకోకుండ, వాడు మొల్లసావు కప్పులవెట్టిన నెత్తి దియ్యకుండ, రొండుజేతుల కాగలిచ్చుకోని "సాబ్ ఇది ఉత్తుత్త మాట గాదు మన ఇజ్జత్ సవా ఉండది. నా ఇజ్జత్ మీ చేతు ఉండది. అని గట్టిగ పట్టు పట్టిండంట. ఇగ ఉడుం తీర్గ పట్టుపట్టిన నబ్బిగాణ్ణి జూసి మొల్లసావ్‌కు గూడ ప్రాణవాత్రికం వొచ్చి రెట్ట పట్టుకోని మసీదు సాటుకు గొర గొర గుంజక పోయి చెవుల ఏందో జెప్పి ఊపుల జర్పి పోయిండంట.

ఇంగ మన తాకుడు గాళ్ళ నబ్బిగాడు దౌడు దీసి గాడ్ది ఉర్కిన నట్లు ఉరుక్కుంట రెడ్డిగట్టు సౌరెక్కల వొచ్చి అగ్గి దున్కుడు ఎన్క ఆకు నలిపి పసరు పిండి రొండు కాళ్ళకు పూసుకొని, పాటి జూత మని ఆణ్ణే పసుల గాస్తున్న బోయసెన్నప్ప మనుమడు చిన్నపోరడు ఎల్లడు లేడు, వాణ్ణి అడ్గి చెకుముకి. దూది దీసుకొని ఇంగులం జేసి ఆ పొర్క ఈ పొర్క ఏసి మండుతుంటె దాంట్ల కాళ్ళు పెట్టి సూసి, ఆ దెక్కిళ్ళ సెట్టు ఇడ్సిన బూత మోలె ఊళ్లెకు వొచ్చి పడ్డడంట. ఈ కరామత అంత కండ్లార జూస్తున్న ఎల్లడు సిన్నోడా? పట్టుగుడుపు ముంచుక పోయినట్లు ఉరుక్కుంట వొచ్చి ఊళ్ళ పోరలకు జాటిండు. ఇగ పోరలు దారా తెగిన పతంగు లోలె గట్టుకు ఎగవడి కండ్లపడ్డ ముండ్ల పొదలన్ని వెర్కి ఆకుదుసి రసం బిండి కాళ్ళకు రుద్దుకొని ఊళ్లెకు వచ్చి మసీదు ముంగల అలాయి దుంకు తుండరయ్యా.

అని రంగడు చెప్పిన మాటలు ఇన్నంక ఎందుకో సంజమ్మకు తాను సౌతాగ సూడా లనిపిచ్చింది. అందుకోసమే రంగణ్ణి జూసి "అరె!

ఈ జోలి ఆ జోలి నాకు జెప్పి నా నోట ఊఁ అని వలికిచ్చి మాపట్యాళ్ల సేండ్లకు కావలి ఎగవెడ్డ మనుకుంటున్నవు లేరా?" అని అడిగె ట్యాళ్లకు; రంగడు "ఆయ్యో! మన పటేలు ఈయాళ్ల నా కప్పుడే ఆటిడ్చు జేసిండు; ఇగోండి. మూడుపైసల బిల్లగూడంగ ఇచ్చిండు. సేండ్ల కొయ్య గొట్టి సున్నం బూసిన బోలె దగిలిచ్చు మని జెప్పితే, మన పసుల కొట్టంల పల్గిపోయిన కుడ్తికుండ సగం బోలెకు అప్పుడె సున్నం బూసి తగిలిచ్చి వొచ్చిన. అని అన్నడు.

సంజ:- వారి! నీవు అనుమంతు ణంత బంటువు రా! అయితె రంగా! మన పసులదొడ్డి ఎన్క మాసాని మిద్దెకు నిచ్చెన ఎయ్యి. ఇంగ దాని సఫుటి కప్పు మీద రొండు నుల్కమంచాలు వొంచి తెల్ల దుప్పటి రేకులు వరుపు. మెత్తలు గిన కైగ అమరిచ్చి పెట్టు బిడ్డ పొద్దుమూకంగ నేను, కోడలుందొర్సాని వొస్తము. నీవు ఊరిచ్చి ఊరిచ్చిచెప్తున్న తమా సేందో జూడాలని ఉందిరా." అని చెప్పి పొద్దుమూకంగనె మాసాని మిద్దెక్కి కూసున్నరు పటేలమ్మలు.

ఇంతట్ల కె సేవుబిల్లలు, పూలపుట్నాలు, కారపప్పుట్నాలు, బొంగులడ్లు, బెల్లపుప్పాన పుట్ట ల్లల్ల వెట్టుకోని కోమటిసెంద్రమ్మ వొచ్చి కూసున్నది. బెండ్లు, బత్తీసలు దీస్కొచ్చి ఓ బుట్టి దుకాణం దెరిసిండు కోమటిఈరయ్య. ఈడ్గిఅనుమక్క అనుపగగ్గిళ్లు దెచ్చి పైన కోసిచ్చెడు అమ్మింది. పెద్దింటిపోరలు ఊసిల్లు గౌనుకోని త్యాపకు సారెడు బుక్కవోసి బర్వ టిచ్చి గుటుక్కు మంటుండరు.

పీర్ల పండుగకు పక్కీరైన పిల్లలంత చిల్కపచ్చబట్టలు తొడుక్కోని రొండు రొండు పైసల బూరసక్కెర సదివిస్తుండరు ఓ దిక్కు కురుమ గేర్లె కెళ్లి వచ్చి కురువనర్సప్ప పీర్లకని కొబ్బరి గిన్నెలు

కజ్జెరపండ్లు గలిపికుచ్చిన దండలు గొనుక్కున్నడు ముక్కిడిపస్తాదు ఇదే మొఖా పోతెదొరుకదు కుసికికుసి, కూలికి కూలి అని నాగ్గు దట్టీలు వెట్టుకొని "అవ్వలూ రాండే నాగ్గు గేర్ల్యమంది గల్సి ఈ నాగ్గుదట్టీలు గొనుక్కోని పీర్లకు గట్టి యిస్తాంసి. సగదు లేకపోతే ఉం దూరోళ్లం యాడికి వోతం? పైకం ఎవ్వసిర్కి ఇత్తురు గని" అని ఆ నాగ్గు దట్టీలు అంటగట్టిండు. అవుసల బాలకిష్టయ్య చేసుకొచ్చిన రొండు ఎండి హస్తాలు రొండు ఛత్రీలు నాగ్గుజుంకా లల్ల అప్పుడే సగం అయి వోయినయి.

ఇంతట్లనె మసీదుల లొల్లి వుట్టుకొచ్చింది బుజ బుజ మను కుంట మంది అందరు మసీదు సుట్టు మూగిన్రు. ఏం దంటె "రివాజు: పోంటి పీర్లను ఎత్తుకోవాలె గని నాకు గురి లేని దేవుణ్ణి మోయ మంటె నే నెందుకు మోస్త నయ్యో" అని సవారిసాయన్న బిగుచ్చుకొని కూసున్నడు. ఇంతట్లనె నబ్బిసావు ముందలికి ఉరుకొచ్చి "అబే సాయిగా! మాకు ఖాయిదా నేర్పేటి హిమ్మతు వొచ్చింది? ఇక్కడ నీవు పెద్దవా, మొల్లా సాబ్ పెద్దనా? మొల్ల సాబ్ మాట ఖరారు లేకుంటె సవార ఎత్తుకు. పో" అని ఉర్మి ఉర్మి మాట్లాడె ట్యాళ్లకు, బురిజల రాయిఏసి మొకం నిండ ఎవరు జిల్లిచ్చుకోవాలె అని వొచ్చిన ఉగ్గాన్ని ఉగుసుంగు కోని మోయకపోతె మోయకపోతి పో వయా గిద్దోళ్ళడు పెదిరిచ్చి బుజ్జకావ ఎక్క వోయిండంట" అని అనుకుంట నాల్‌సాపు పక్కకు నిలవడ్డడు. ఇంతట్లనే ధర్మపురం కెల్లి వొచ్చిన అఫ్జల్ మియ్యాన్ పిల్సి సవారికి కట్టడి జేసిండు. బీబీఫాత్మమ్మ అఫ్జల్ మియ్యాకు నాల్‌సావు నేమొ నబ్బిసావుకు కట్టడి జేసిండు.

ఈ కొత్త కట్టుబాటు తోని ఖుషిపడిన ఇద్దరు మాదేకులోళ్లు పీర్ల నెత్తుకోని అలాయి సుట్టు దిరిగి బొడ్రాయి కాడికి వచ్చిండ్రు

వాళ్లెంట సవారి సాయన్న గూడ నడ్సిండు. ఈ పీర్ల సవారి, మసీదు మూలమల్పు దాటి సాయిరెడ్డి పటేలింటికి వచ్చిందో లేదో పెద్దకోడలు పార్వతమ్మ రొండు కడ్వల నీళ్లు సాకవోసి నిరుడు కొడుకు పుట్టినందుకు కట్టిన ముడుపు దట్టి దెచ్చి మొల్లసావు కిచ్చి ముట్టినట్లు ఊదుపొగ ఎయ్యుమనిజెప్పి ఏపిచ్చింది. ఆ ఊదు అగ్గిలవడి పొగలు లేసేవి లేస్తుండంగనే ఇంత సేవు మందిల గల్సి కాన్రా కుండ యాడ్నో నత్కిన సాయన్న సింగిడి ఇడ్సినబాణమోలె రయిం మను కుంటొచ్చి అమాతం నబ్బిసావు మీదికి ఎగిరి గద్దగొట్టినట్లు పీరిని గుంజుకోని సవారి నిండిండు. అబ్బ! ఇంగ ఆ పీరి సత్తెం జూడు పై నిండుతుంటె సూసె టోళ్లకే ఊగబుద్ది అయింది. ఇంతట్లకే పార్వతమ్మ సంటోణ్ణి గొంటొచ్చి నాల్‌సాప్ ముందలేసి "సామి నా కొడుకును సల్లంగ జూడు యాట యాట నా ఇంట్ల యిట్లనే కొత్తదట్టి గట్టుకొని పోవాలె" అని మొక్కుతుండది. రంగడు గుడ్డెలుగు ఏశం ఏసుకోని గుర్కు గుర్కు మను కుంట దిర్గుతుండడు. బైండ్లోళ్లు ఒగరి జోలి ఒగరికి దెల్వకుండ తప్పెట్లు గొట్టుండరు. ఆయిందం బోపిచ్చుకోని పెద్దమంగలోడు దివిటీలకు కొత్త నూనె సుట్టలు దగిలిస్తుండడు. చిన్నాపెద్ద అంతగల్సి లొల్లిలొల్లి జేస్తుండరు.

ఇట్ల మొక్కువళ్లు, ఏశాలు, నదివిచ్చుకాలు జర్గుతుండంగనె సబ్బిసావుకు ఎకాఎకి కడుపుల నొప్పిలేసి సవారి గివారి అంత మర్సి త్యాలగుడ్లేసి కుప్పగూలినట్లు గూల వడ్డడు. ఇగ అప్పుడు మొల్లసావు, వస్తాదు, ఒగరి మొకాలు ఒగరు జూసోకని, అందరు సుట్టుజేరి ఊదుపొగేసి తుర్తుల పటేలు ఇంట్లకెల్లి తస్తరి దెప్పిచ్చి జాఫ్‌రాన్ తోన ఏందో అక్షిరాలు రాసి కడ్గి తాపుతె జర జర మణిషి అయిండు. నబ్బిసావు.

ఇంగ సవారిసాయన్న యాది పెట్టిచ్చుకోకుంద ఎదురు బెదరు అన్ని ఇడ్సి సవారి నిండుకుంట ఊరంత దిర్గి మొక్కువళ్లు ముట్టజెప్పుకోని పడికట్టుదప్పకుంద నడ్సి అలాయి కాడికి వొచ్చిండు. అప్పటికే చింతమొద్దులు ఏసి కణ కణ నిప్పులు జేసిన అలాయిల కెల్లి ఆడ్కెల్లి ఈడికి. ఈడ్కెళ్కి ఆడికి పూలల్ల. మకుమలు బట్ట లల్ల నడ్సినట్లు మూడుసార్లు నడ్సుకుంట పోయిండు. ఇది జూసి ఊరన్న ఊరు కట్టున గదిలింది. దండాలు పెట్టె టోళ్లు. సత్తెం అంటె అదిరా అనె టోళ్ళు. కులం గాదురా నమ్మకం అనే టోళ్ళు ఉపాసం బలం రా అనె టోళ్ళు. నాల్సావ్రా నన్ను సక్కగ జూడు తండ్రీ! ఈ నెల దప్పితే నీకు పట్టు దట్టి గట్టిస్త. అనె టోళ్ళు అందరాడ గూడిన్రు. అందరి నోళ్ళల్ల ఆయాళ్ల సాయన్న నే మెదిలిండు.

ఈ చిత్రం కండ్లార జూసిన సంజెమ్మ తెల్లారి రంగ దొస్తె వాణ్ణి జూసి "రంగా! నీవు జెప్పింది నిజం రా: మనుసుల మర్మం లేకుంద నమ్మకం ఉండాలె గని. అగ్గిల నడు వొచ్చు అలుగు కు అడ్డం ఈదొచ్చురా! ఎట్లైనా సాయిగాడు సత్తెం గల్లోడేరా!" అని అన్నది.